GOVERNMENT OF ANDHRA PRADESH – DEPARTMENT OF AGRICULTURE
AGRICULTURAL TECHNOLOGY MANAGEMENT AGENCY (ఆత్మ) GUNTUR
Cell No: 95055 71099, Fax No: 0863-2234825, Email: pdatmaguntur@rocketmail.com

# Single color Pamphlet on Management practices in crops damaged due to excess rains by ATMA, Guntur District, Andhra Pradesh State, INDIA

## వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ
### ఆత్మ, (ATMA) గుంటూరు జిల్లా

## గుంటూరు జిల్లాలో అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులు

గుంటూరు జిల్లాలో అక్టోబరు నెలలో 130.5 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావలసి వుంది. ఈ శాన్య రుతుపవనాలు బలంగా ఉండటం, అల్పపీడనం వలన జిల్లాలోని అన్ని మండలాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. అక్టోబరు 27 వరకు 348.8 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. 22-27 వరకు వర్షాలు కురుస్తూనే వున్నాయి. అక్టోబర్‌లో 165 శాతం అధికంగా వర్షపాతం నమోదైంది. అధిక వర్షాల వలన వివిధ పంటలు దెబ్బతినకుండా రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలి.

**వరి:**

- ప్రస్తుతం జిల్లాలో వరి పిలకదశ నుంచి అంకురం దశలో వుంది. అధిక వర్షాల వలన అగ్గితెగులు, పాము పొడ తెగులు ఆశించే అవకాశం వుంది.
- అగ్గితెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ 0.6 గ్రాములు లీటర్ నీటికి, పాము పొడ తెగులు నివారణకు హెక్సాకొనజోల్ 2 మిల్లీ లీటర్లు, లేదా ప్రోఫికొనజోల్ ఒక మిల్లీమీటర్ నీటికి కలిపి చల్లాలి.

**పత్తి:**

- వర్షాలు తగ్గగానే వీలైనంత త్వరగా మురుగునీరు తొలగించాలి.
- నీటి ముంపునకు గురైన మొక్కలు సమర్థవంతంగా భూమి నుంచి పోషకాలు తీసుకోలేవు. అందువలన యూరియా రెండు శాతం లేక పొటాషియం నైట్రేట్ రెండు శాతం ద్రావణాన్ని పైరుపై చల్లాలి. వీటితో పాటు మెగ్నీషియం సల్ఫేట్ కూడా ఒక శాతం కలపాలి.
- ఎకరానికి 30 కిలోల యూరీయా, 15 కిలోల మ్యూరేటా పొటాష్ కలిపి మొక్కల మొదలు దగ్గర వేయాలి.
- మొక్క పూత దశలో ఉండి, పూత, పిందె రాలడం ఎక్కువగా వుంటే 10 పీపీఎమ్ నాఫ్తలిన్ ఎసిటిక్ ఆమ్ల ద్రావణాన్ని 4-5 రోజుల్లో రెండు సార్లు చల్లాలి. దీని వలన మొక్కలోని హార్మోనులను సమతుల్యతకు తీసుకురావడం ద్వారా పూత, పిందెరాలకుండా నివారించుకోవచ్చు.
- గాలిలో తేమ ఎక్కువగా వుండటం వలన తెగుళ్ల పెరగడానికి అవకాశం వుంది. కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

**తెగుళ్ల నివారణ సూచనలు:**

- ఆకు ఎండు, లేదా కాయ కుళ్ళు తెగులు నివారణకు 30 గ్రాములు కాఫర్ ఆక్సిక్లోరైడ్, ఒక గ్రాము స్ట్రెప్టోసైక్లిన్‌ను 10 లీటర్లు నీటిలో కలిపి 15 రోజుల్లో మూడు సార్లు చల్లాలి.

❖ ఆకు మచ్చ తెగుళ్ళ నివారణకు మూడు గ్రాముల కాఫర్ ఆక్సిక్లోరైడ్ లేదా 2.5 గ్రాముల మాంకోజబ్ ఒక గ్రాము ప్రోఫికొనజోల్ ఒక లీటర్ నీటిలో కలిపి 10-15 రోజుల్లో మూడు సార్లు పిచికారి చేయాలి.

❖ మజ్జిగ తెగుళ్ళ నివారణకు మూడు గ్రాముల గంధకం లేదా ఒక గ్రాము కార్బన్ డిజంలీటర్ నీటిలో కలిపి 5-7 రోజుల్లో చల్లుకోవాలి.

(ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం మరియు ఏరువాక, లాం ఫారం, గుంటూరు వారి సహకారముతో...)

## అధిక వర్షపాతం ఉన్న ప్రాంతాలలో ఉద్యాన పంటలకు తీసుకోవలసిన జాగ్రత్తలు

వర్షాలు అధికంగా కురవడం వలన లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలబడి మిరప, పసుపు, కూరగాయల వంటి ఉద్యాన పంటలు ముంపునకు గురై నష్టం వాటిల్లుతుంది. ఈ పరిస్థితులలో అధిక తేమ వలన వేర్ల ద్వారా మొక్క అవసరమైన పోషకాలను తీసుకోలేదు. మొక్కలు ఉరకెత్తి తలలు వాల్చుతాయి. పంటలను తెగుళ్ళు ఆశించడమే కాకుండా, సూక్ష్మ ధాతు లోపాలు కూడా ఎక్కువగా కనబడే అవకాశముంది. ఈ పరిస్థితులలో పంట దశ మరియు ముంపు ఉధృతిని బట్టి తగిన జాగ్రత్తలు పాటించినట్లయితే పంటను రక్షించుకొని నష్టాన్ని కొంతవరకు తగ్గించుకొనే అవకాశం ఉంది. ఇందులో భాగంగా, ప్రధానంగా పొలం నుండి అధికమైన నీటిని వెంటనే బయటకు పంపించే ఏర్పాటు చేయాలి.

### మిరప

❖ ఉరకెత్తిన పొలాల్లో మొక్కలు వెంటనే తేరుకోవడానికి లీటరు నీటికి 10గ్రా. యూరియా మరియు 10గ్రా. పంచదార కలిపిన ద్రావణాన్ని వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

❖ మొక్కలు వడబడి, తలలు వాల్చినట్లయితే లీటరు నీటికి 5 గ్రా. మెగ్నీషియం సల్ఫేటు కలిపిన ద్రావణం పిచికారి చేయాలి.

❖ ఇనుప ధాతులోపంతో మొక్కలు పాలిపోయినట్లు కనబడితే 10 లీటర్ల నీటికి 50గ్రా. అన్నభేదితో పాటు ఒక నిమ్మచెక్కరసం కలిపి పిచికారి చేయాలి.

❖ కాపుతో ఉండి, వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదళ్ళ చుట్టూ మట్టిని ఎగదోయాలి.

❖ నేల అదునుకు వచ్చిన వెంటనే గొర్రువేసి అంతర కృషి చేసినట్లయితే త్వరగా ఆరుతుంది.

❖ పై పాటుగా ఎకరానికి అదనంగా 30 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్, 200 కిలోల వేపపిండి వేయాలి.

❖ మొక్కలు తేరుకున్న తరువాత స్థూల పోషకాల మిశ్రమాన్ని (5గ్రా./లీటరు నీటికి) మరియు సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని (2.5గ్రా/లీటరు నీటికి) ఒకదాని తరువాత ఒకటి వారం రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేయాలి.

❖ పంటను బాక్టీరియా ఆకుమచ్చ, కానోఫోరా వంటి తెగుళ్ళు ఆశించే అవకాశం వుంది కాబట్టి, ముందు జాగ్రత్త చర్యగా 10 లీటర్ల నీటికి 30గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ మరియు 1 గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ మందులను కలిపిన ద్రావణం పిచికారి చేసి వీటిని వ్యాప్తిని అరికట్టాలి.

- వేరుకుళ్ళు ఆశించిన చేలల్లో కాపర్ ఆక్సీక్లోరైడ్ 30గ్రా. లేదా కార్బండిజమ్ 10 గ్రా. చొప్పున 10 లీటర్ల నీటిలో కలిపిన ద్రావణాన్ని మొక్కల మొదళ్ళలో పోయాలి.
- కాయకుళ్ళు, కొమ్మ ఎండు తెగులు వ్యాప్తి చెందకుండా 1 మి.లీ. ప్రొపికొనజోల్ లేదా 0.5 మి.లీ. డైఫెన్‌కొనజోల్ లేదా 2.5 గ్రా. కాపర్ హైడ్రాక్సైడ్ లేదా 2.5 గ్రా. సాఫ్ మందులను లీటరు నీటికి కలిపి, మందులను ఒకటి మార్చి ఒకటి వారం రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేయాలి.
- పంట నాశించే వివిధ రకాల గొంగళి పురుగుల నివారణకు క్లోరిఫైరిఫాస్ 2.5 మి.లీ. లేదా అసిఫేట్ 1.5 గ్రా. లేదా నొవాల్యురాన్ 0.75 మి.లీ. వంటి కీటక నాశిని మందులను పిచికారి చేయాలి.

**<u>కూరగాయ పంటలు:</u>**

- ముంపుకు గురయి, వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదళ్ళ చుట్టూ మట్టిని ఎగదోయాలి.
- ఉరకెత్తిన పొలాల్లో మొక్కలు వెంటనే తేరుకోవడానికి లీటరు నీటికి 10 గ్రా. యూరియా కలిపిన ద్రావణాన్ని వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. పెద్ద మొక్కలపై 2 శాతం యూరియా (20 గ్రా./లీటరు నీటికి) పిచికారి చేయవచ్చును.
- పంట బాగా ముంపుకు గురై అధిక శాతం మొక్కలు చనిపోయినట్లయితే, పంటను పూర్తిగా తొలగించి నేల అదునుకు వచ్చిన తరువాత బెండ, ధనియాలు వంటి నేరుగా విత్తుకునే పంటలను వేసుకోవాలి.
- నారు అందుబాటులో ఉన్నట్లయితే లేత తోటల్లో చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటుకోవాలి.
- నేల అదునుకు వచ్చిన వెంటనే గొర్రువేసి అంతర కృషి చేసినట్లయితే త్వరగా ఆరుతుంది. పై పాటుగా యూరియా, పొటాష్, వేపపిండి అదనంగా వేయాలి.
- మొక్కలు తేరుకున్న తరువాత స్థూల పోషకాల మిశ్రమాన్ని (5గ్రా./లీటరు నీటికి) మరియు సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని (2.5గ్రా/లీటరు నీటికి) ఒకదాని తరువాత ఒకటి వారం రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేయాలి.
- పంటకు ఆకుమచ్చ, కాయకుళ్ళు, బూజు తెగుళ్ళ ఉధృతి అధికంగా ఉంటుంది కాబట్టి ముందు జాగ్రత్త చర్యగా లీటరు నీటికి 2.5గ్రా. సాఫ్ మందును కలిపి రెండుసార్లు పిచికారి చేయాలి.
- వేరుకుళ్ళు ఆశించిన చేలల్లో కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రా. లేదా కార్బండిజమ్ 10 గ్రా. చొప్పున10 లీటర్ల నీటిలో కలిపిన ద్రావణాన్ని మొక్కల మొదళ్ళలో పోయాలి.
- పంటల నాశించే వివిధ రకాల గొంగళి పురుగుల నివారణకు క్లోరిఫైరిఫాస్ 2.5 మి.లీ. లేదా అసిఫేట్ 1.5 గ్రా. లేదా నొవాల్యూరాన్ 0.75 మి.లీ. వంటి కీటకనాశిని మందులను పిచికారి చేయాలి.

**<u>పసుపు:</u>**

- వర్షాలు ఆగిన వెంటనే పంటపై లీటరు నీటికి 5 గ్రా. పొటాషియం నైట్రేట్ కలిపిన ద్రావణాన్ని వారం రోజుల వ్యవధితో 2-3 సార్లు పిచికారి చేయాలి.

- పంటలో ఇనుప ధాతులోపం ఏర్పడి లేత ఆకులు పాలిపోయినట్లు కనబడితే, 10 లీటర్ల నీటిలో 50 గ్రా. అన్నభేది ఒక నిమ్మచెక్కరసం, జిగురు మందులతో కలిపి 15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి.
- నేల అదునుకు వచ్చిన వెంటనే అంతర కృషి చేసినట్లయితే త్వరగా ఆరుతుంది. పై పాటుగా ఎకరానికి 50 కిలోల యూరియా, 40 కిలోల పొటాష్‌తో పాటు 200 కిలోల వేపపిండి వేయాలి.
- ఆకుమచ్చ తెగులు వ్యాపించకుండా ముందు జాగ్రత్తగా ప్రొపికొనజోల్ 1 మి.లీ. కలిపిన ద్రావణాన్ని పిచికారి చేయాలి.
- దుంపకుళ్ళు ఆశించినట్లయితే పాదుల్లో మొక్కల చుట్టూ నేలను కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా.లీటరు నీటికి కలిపిన ద్రావణంతో తడపాలి. తెగులు ఉధృతి అధికంగా ఉన్నట్లయితే లీటరు నీటికి 2.5గ్రా. రిడోమిల్ మందును కలిపిన ద్రావణంతో తడపాలి.

(ఉద్యాన పరిశోధనా స్థానం, లాం ఫారం, గుంటూరు వారి సహకారముతో)

# ఆత్మ హత్యలు ఆపండి!

(ఒక అభ్యుదయ రైతు విజ్ఞప్తన...)

నా తోటి రైతు సోదరా! ఒక్క క్షణం ఆలోచించు!
నీవు లేని నీ కుటుంబాన్ని ఊహించ గలవా!
నీ చిన్నారుల చిరునవ్వులు గుర్తుచేసుకో!
నీ ఆత్మస్థైర్యమే నీ కుటుంబానికి రక్ష!
నీ బలహీన ఆలోచనలను జయించు!
నీతోనే నీ కుటుంబ సంతోషమని గ్రహించు!
నీ కుటుంబ సంతోషం కోసం ఆత్మహత్యలు వద్దు.
నీ నిర్ణయం కాకూడదు నీ కుటుంబానికి అంధకారం.
మరొక్కసారి ఆలోచించు...




**ప్రభుత్వ చేయూతను అందుకోండి**
**ఆత్మ స్థైర్యాన్ని పెంచుకోండి! ఆత్మ హత్యలను మానండి!**

ప్రాజెక్ట్ డైరెక్టర్
వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ,
ఆత్మ, గుంటూరు

ఛైర్మన్ మరియు జిల్లా కలెక్టర్
వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ,
ఆత్మ, గుంటూరు